17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 23 ఫిబ్రవరి 2024 | పేజీలు 10

# పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:**

శ్రీ సత్య సాయి జిల్లాలో 0.5 సంవత్సరాల లోపు 2,07,659 మంది పిల్లలు ఉన్నట్లు గణాంక వివరాలు ఉన్నాయని, పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా వచ్చే మార్చి నెల 3న ( ఆదివారం) జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఇమ్మ్యునైజేషన్ విభాగం ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 100% శాతం పోలియో చుక్కలు వేయించాలని దీనికై ఆయా అనుబంధ శాఖ అధికారులు సమన్వయ సహకారాలతో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ మంది ప్రజలు ఉండే పరిసరాలలో ప్రత్యేకంగా పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన జన కూడళ్లు , మారుమూల గిరిజన మత్స్యకార ప్రాంతాలు, నేషనల్ హైవే, షాపింగ్ కాంప్లెక్స్ ఏరియా,

మిగతా 3లో

### పెన్నా నదిలో కనిపించని నీటి ప్రవాహం

- **భక్తులు పుణ్యస్నానాలు ఆచరించటం ప్రశ్నార్థకమే!**

## 25న ఏటి గంగమ్మ

# తిరునాళ్ళు



నీటి ప్రవాహం లేక కళా హీనంగా దర్శనమిస్తున్న పెన్నానది.



పెన్నానది ఒడ్డున భక్తుల కొంగుబంగారంగా కొలువైన ఏటి గంగమ్మ

**ఉరవకొండ, మేజర్‌న్యూస్:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపాన పెన్నా నది ఒడ్డున ప్రతి ఏటా జరిగే ఏటి గంగమ్మ తిరునాళ్ళు ఎల్లుండి ఆదివారం జరగనున్నాయి. మాఘ మాసం మూడవ ఆదివారం ఏటి గంగమ్మ తిరునాళ్లను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా భక్తులు ( మహిళలు ) పెద్ద ఎత్తున పాల్గొని పెన్నా నదిలో పుణ్యస్నానాలు ఆచరించుట అనాదిగా వస్తున్న ఇక్కడి ఆనవాయితీ. పెన్నా నదిలో ప్రవహించే తుంగభద్ర జలాల్లో పుణ్యస్నానాలు ఆచరించి అక్కడ కొలువైన ఏటి గంగమ్మను దర్శించుకుంటే సర్వపాపాలు తొలగి పుణ్యఫలం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అయితే ఈ సారి పెన్నా నదిలో తుంగభద్ర జలాల జాడ కనిపించకపోవడంతో పుణ్య స్నానాలు ఆచరించుట భక్తుల పాలిట శాపంగా మారింది. పెన్నా నది నీటి ప్రవాహన్ని నోచుకోక అడుగంటి పోవడంతో కనుచూపుమేర నీరు కనిపించక నది పొడవునా బండ రాళ్లు, గడ్డిమొదులు దర్శనమిస్తున్నాయి. ఇక్కడి ఉమ్మడి జిల్లాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం నెలకొనడంతో తుంగభద్ర జలాశయం లోకి ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు ఆశించిన స్థాయి కి చేరలేదు. దీంతో పీఏబీఆర్ జలాశయం అడుగంటి పోయింది. హెచ్ ఎల్ సి ద్వారా ప్రవహించే తుంగభద్ర జలాలతోనే పీఏబీఆర్ జలాశయాన్ని నింపాల్సి ఉంది.

02 పేజీలో

## ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చు పరిమితికి మించకుండా

# చూడాలి

### జిల్లా కలెక్టర్ యం.గౌతమి

### ఎన్నికల కమిషన్ సూచనలను తూచా తప్పకుండా పాటించాలి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

**ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చు పరిమితికి మించకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం ఏఈవోలు మరియు అకౌంటింగ్ టీమ్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో వీడియో సర్వేలెన్స్ టీంలు (విఎస్టీ), వీడో వీవింగ్ టీం (వివిటీ), ఫ్లయింగ్ స్క్వాడ్ (ఎఫ్ఎస్), స్టాటిక్ సర్వేలెన్స్ టీంలు (ఎస్ఎస్టీ), మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి), అసిస్టెంట్ ఎలక్షన్ అబ్జర్వర్ (ఏఈవో), ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్‌తో అకౌంటింగ్ టీం సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చు పరిమితికి మించకుండా చూడాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి 95 లక్షల రూపాయలు, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 40 లక్షల రూపాయలు అభ్యర్థులు వ్యయ ఖర్చు చేయా లని ఎన్నికల కమీషన్ సూచించడం జరిగిందని, అందు కు లోబడి అభ్యర్థుల వ్యయ ఖర్చు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు అనధికారికంగా, లోపాయికారీగా చేస్తున్న వ్యయ ఖర్చు వివరాలు పర్యవేక్షి స్తూ చెప్పిన పరిమితులకు మించి ఖర్చు చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం అధికారులపై ఉందన్నారు. అభ్యర్థుల అందరి వివరాలు అధికారులతో ఉండాలని,

03



గోపాలపురంలో ప్రచారం ప్రారంభించిన పల్లె రఘునాథ రెడ్డి

## ఎన్నికలను ఆషామాషీగా

# తీసుకోకండి

### మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి

- రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం ఎంతైనా అవసరం
- ఎన్నికల శంఖారావాన్ని ప్రారంభించాం

**పుట్టపర్తి మేజర్ న్యూస్:**

**మరో 50 రోజులలో జరిగే ఎన్నికలను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆషామాషిగా తీసుకోకూడదని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త పల్లె రఘునాథ1 రెడ్డి.**

గురువారం పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్కపట్నం మండలం గోపాలపురం గ్రామంలో ఆయన ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. గ్రామంలోని ఆలయంలో పూజలు నిర్వహించి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. అనంతరం గ్రామ నడిబొడ్డున జరిగిన బహిరంగ సభలో

02

## ఎస్ఐ ఎన్వీ రమణకు నివాళులర్పించిన జిల్లా ఎస్పీ

**ప్రభుత్వ లాంఛనాలతో కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు**

**ధైర్యంగా ఉండాలని ఎస్సై కుటుంబ సభ్యులకు భరోసా కల్పించిన జిల్లా ఎస్పీ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రంలో నిన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నంద్యాల జిల్లా ఎస్సై మరియు అనంతపురం వాసి అయిన నంబూరి వెంకట రమణ అంత్యక్రియలు కన్నీటి వీడ్కోలు మధ్య ఈరోజు ముగిశాయి. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ ఎస్సై ఎన్వీ రమణ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి భార్య శ్రీవాణి, కూతురు అనూషలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఎస్పీ భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్రం భూత్పూర్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్సై ఎన్వీ రమణ, అల్లుడు పవన్ సాయి, డ్రైవర్ చంద్రశేఖర్‌లు చనిపోయారు. వీరిలో ఎస్సై మృతదేహాన్ని స్థానిక రామచంద్రనగర్ లో ఉన్న ఆయన స్వగృహానికి ఈరోజు తీసుకొచ్చారు. 1989 సంవత్సరంలో ఇతను జిల్లా పోలీసుశాఖలో కానిస్టేబుల్ గా చేరాడు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఎస్సైగా పదోన్నతి పొందాక నందికొట్కూరు పోలీసు స్టేషన్లో

మిగతా 2లో

## ఎన్నికలను ఆషామాషిగా తీసుకోకండి

మొదటి పేజీ తరువాయి

ఆయన మాట్లాడుతూ ఇవి సాదాసీదా ఎన్నికలు కాదని, రాష్ట్రానికి దశ దిశ నిర్దేశించే ఎన్నికలన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి, గత ఐదేళ్ల పాలనలో ప్రజలకు నరకం అంటే ఏంటో చూపించాడన్నారు. జగన్ పాలనలో ఏ వర్గము సంతోషంగా లేదన్నారు. గత ఐదేళ్ల పాలనలో అక్రమాలు, దౌర్జన్యాలు, భూకబ్జాలు, బెదిరింపులతో రాక్షస పాలన సాగిందన్నారు. సమస్యల సాధన కోసం, హక్కుల కోసం ఆందోళన చేపట్టిన అన్ని వర్గాల ప్రజలపై నిత్యం పలు రకాల కేసులు నమోదు చేసి అన్ని వర్గాలను భయాందోళనకు గురి చేశాడన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలనను చవి చూశామన్నారు. ఈ ఎన్నికలను జీవన్మరణ సమస్యగా భావించి అందరూ కష్టపడి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన సంస్కరణలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎవరు చేపట్టలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొనసాగిస్తామని, సూపర్ సిక్స్ పథకాల ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తామన్నారు. విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, రైతులతో పాటు అన్ని రంగాల వారిలో ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలనే ఆలోచన వచ్చిందని, జగన్మోహన్ రెడ్డిని ఓడించాలనే పట్టుదలతో ఉన్నారన్నారు. అగ్నికి వాయువు తోడైనట్టు తెలుగుదేశం పార్టీకి జనసేన పార్టీ సహకారం వల్ల ఏడు శాతం అదనపు ఓట్లు మనకు లభించబోతున్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు జగన్మోహన్ రెడ్డిని ఓడించాలనే పట్టుదలతో ఉన్నాయన్నారు. అనంతరం పల్లె రఘునాథ్ రెడ్డి కృష్ణాపురం దళితవాడలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. పంచాయతీ కేంద్రమైన కృష్ణాపురంలో పాదయాత్ర చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ స్కౌట్ అండ్ గైడ్స్ దినోత్సవం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రపంచ స్కౌట్ అండ్ గైడ్ దినోత్సవ కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి బొమ్మయ్య పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాక ఆవిష్కరణ చేసి తర్వాత సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం పిల్లలుకు స్కౌట్ ఉద్యమం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు షహీనా విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని శ్రీ సాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ అధ్యక్షతన విద్యార్థులకు సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. వన్నూరప్ప ముఖ్య వక్తగా ఇచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వ నిధులతో నిర్వహింపబడే అన్ని వ్యవస్థలను అక్రమాలు జరిగి ఉంటే వాటికి సంబంధించిన అంశాలపై ప్రతి పౌరుడు సమాచారాన్ని కోరవచ్చున్నారు. 30 రోజులలో సమాచారం అందివ్వాలని, ఇవ్వకపోతే ఆ వ్యవస్థ నిర్వాహకులు శిక్షకు గురి అవుతారని తెలిపారు. ప్రాణా హానికి సంబంధించిన అంశం అయితే బాధితుడు గాని అతని పక్షాన కుటుంబ సభ్యులు గాని,బంధువులు గాని సమాచారాన్ని కోరితే 48 గంటలలోపు అందివాల్సి ఉంటుందన్నారు. మొట్టమొదటిసారిగా సమాచార హక్కు చట్టం కోసం పోరాటం చేసిన వ్యక్తి డాక్టర్ అరుణ రాయ్ ఐఏఎస్ గారన్నారు. కలెక్టర్ గా పనిచేస్తూ తన పదవికి రాజీనామా చేసి సమాచార హక్కు చట్టం కోసం పోరాటం చేసిన మొదటి వ్యక్తి అన్నారు. అక్టోబర్ 12, 2005లో దేశవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం పూర్తిగా అమల్లోకి వచ్చింద న్నారు. అనంతరం విద్యార్థులకు సమాచార హక్కు చట్టం గురించి షార్ట్ ఫిలిం వేసి చూపించారు. కరపత్రాలను, సమాచార హక్కు చట్టం పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ అవగాహన సదస్సులో డా. మధుసూదన్ వి ఫిరోజా,డాక్టర్. ఎన్. ఓ బి రెడ్డి, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు సమన్వయకర్త రాక

**నల్లచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రము లోని గీతామందిరం యందు నిర్వహించునున్న వాలంటీర్ల వందనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కదిరి వైఎస్సార్సీపీ సమన్వ యకర్త మగ్బూల్ అహ్మద్ విచ్చేస్తు న్నారనీ మండల నాయకులు తెలిపారు. ప్రజా ప్రతినిధులు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి, కన్వీనర్ బట్టి హైదర్వలి లు కోరారు.

## శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలు అందజేత



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని దుగనేపల్లి గ్రామంలో బుధవారం అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల విద్య ప్రతిష్ట కార్యక్రమం గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహిం చారు. గ్రామానికి చెందిన ముతాల శంకర్, శ్రీనివాసులు సోదరులు సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహాలను విరాళం ను అందజేశారు. గ్రామంలో శ్రీరామ నవమి, ఇతర వేడుకలకు ఉత్సవ విగ్రహ ప్రతిమలను విగ్రహాలను అందజే సినట్లు తెలిపారు.

## పత్రిక విలేకర్లపైన, కార్యాలయం మీద దాడులు చేయడాన్ని వ్యతిరేకిద్దాం

### ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం





**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రజ్యోతి విలేకరులపైన ఈనాడు కార్యాలయం మీద వైయస్సార్సీపి పార్టీ కార్యకర్తలు దౌర్జన్యం చేసి దాడులు చేయడాని మేము తీవ్రంగా ఖండిస్తూ, పొట్టి శ్రీరాములు సర్కిల్లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు లో వైఎస్ఆర్సిపి పార్టీ ఏర్పాటుచేసిన సిద్ధం కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వచ్చి ప్రసంగిస్తున్న సమయంలోనే ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ మీద దాడి చేయడం, కర్నూలు జిల్లాలో విలేకరుల పైన ఈనాడు కార్యాలయం మీద దాడులు చేసి బెదిరించడాన్ని మంచి పద్ధతి కాదని తెలుపుతున్నామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికలు, మీడియా కీలకంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చేసే తప్పులను ఎత్తిచూపి సరిదిద్దుకోమని తెలుపుతూ ఉంటాయి. ఇంకా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి పాటుపడడంలో మీడియా కీలకంగా ఉంటుంది. ప్రభుత్వం మీడియా గొంతును నొక్కి అణిచివేయాలనుకుంటే ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అవుతుంది. విలేకర్ల పైన దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కట్టి చర్యలు తీసుకుంటూ విలేకరుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జర్నలిస్ట్ అసోసియేషన్ వారు జరిపే ఉద్యమాలకు మా పార్టీ సంపూర్ణ మద్దతును తెలుపుతున్నది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ పట్టణ కార్యదర్శి చిన్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు దేవేంద్ర, సత్తార్ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు పట్టణ పేదల సంఘం కార్యదర్శి జిలాన్, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు భాష, జానయ్య, ప్రతాప్, కృష్ణ, రామంజి, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## 25న ఏటి గంగమ్మ తిరునాళ్లు

మొదటి పేజీ తరువాయి

జలాశయంలో కనీస నీటిమట్టం ఉంటేనే అక్కడ విద్యుత్ ఉత్పత్తి జరిగి డ్యామ్ నుంచి కిందికి లీకేజీ జలాలు పెన్నా నది ద్వారా ప్రవహిస్తాయి. పీఏబీఆర్ జలాశయంలో నీరు అడుగంటి పోవడంతో పెన్నా నది జలకళను కోల్పోయి కళాహీనంగా కనుపడుతోంది. ఏటి గంగమ్మ తిరునాళ్ళు మాఘ మాసాన్ని పురస్కరించుకొని పెన్నా నదిలో పుణ్యస్నానాలు ఆచరించడం భక్తుల పాలిట కలగా మారింది. పీఏబీఆర్ అధికారులు, దేవదాయ శాఖ అధికారులు జలాశయం నుంచి భక్తుల పుణ్య స్నానాల కోసం అవసరమైన నీటిని పెన్నా నదికి మళ్లించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని భక్తాదులు కోరుతున్నారు.

## ప్రజా సేవలో హెచ్ సిద్దాపురం ఉమేష్



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో మలపనగుడి పంచాయతీ హెచ్ సిద్దాపురం గ్రామనకి చెంది చెందిన హెచ్ ఆర్ ఉమేష్, ప్రజా సేవకుడిగా మండలంలో మంచి వ్యక్తిగా పేరు ప్రఖ్యాతలు పొందాడు. ఆయన దేవాలయాలకు, విరాళాలతో పాటు తన సొంత గ్రామంలో కాకుండా ఎవరు ఏ కష్టం వచ్చినా వారికీ సహాయ, సహకారాలు గత 15 సంవత్సరం లుగా ప్రజా సేవ చేస్తున్నారు. మూడో కంటికి తెలియకుండా ఎన్నో దాన ధర్మాలు చేసుకుంటూ ప్రజల కష్టాసుఖాలకు సహాయంగా ఆదుకుంటున్నారని అక్కడ చుట్టుపక్కల గ్రామంలో ప్రజలు పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తి సేవలు చేయాలంటే ఇంకా చాలా ప్రజలకు మరిన్ని ప్రజాసేవ చేయడానికి రాజకీయ ప్రవేశం చేస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రజలు కోరుకున్నారు. కాంగ్రెస్ టికెట్ కోసం పరిశీలనలో రాయదుర్గం నుంచి పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఇలా మండలంలోనే కాదు నియోజకవర్గంకు కూడ సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరుతున్నారు.

## ప్రాథమిక పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలు వితరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఎన్నారై వాసవి సంఘం వారు పాఠశాలకు రూ. 24000లు విలువ చేసే గ్రంథాలయ పుస్తకాలు గురువారం ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఎన్నారై వాసవి సంఘం వారి మరియు ఎన్నారై మహేష్ సహకారంతో పుస్తకాలను ఉచితంగా ఇవ్వడం జరిగింది అందుకుగాను పాఠశాల సిబ్బంది ఎన్నారై మహేష్ తల్లి భాగ్యలక్ష్మిని ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా నక్కలపల్లి గ్రామంలో చదివి మిలిటరీలో చేరిన వారి తల్లిదండ్రులకు నక్కలపల్లి ఆంజనేయ కూతురు ఎన్నారై సుజాత తరపున 15మందికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సర్పంచ్ రామి రెడ్డి, పాఠశాల చైర్మన్ వీరారెడ్డి, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఎన్వీ రమణకు నివాళులర్పించిన జిల్లా ఎస్పీ

మొదటి పేజీ తరువాయి

ఆతర్వాత రాచర్ల ఎస్ హెచ్ ఓ గా పని చేస్తున్నారు. సౌమ్యుడు, వివాద రహితుడు. అనంతపురంలోని తన స్వగృహంకు తీసుకొచ్చిన ఎస్సై మృతదేహాన్ని ఎస్పీ గారు సందర్శించారు. మృతదేహంపై పూల గుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం మృతదేహాన్ని గార్లదిన్నె మండలం మర్తాడు సమీపంలోని సొంత తోటకు తీసికెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. పిటిసి అదనపు ఎస్పీ జె. మల్లికార్జున వర్మ, అనంతపురం డీఎస్పీ జి. వీరరాఘవరెడ్డి, పలువురు సి.ఐ లు, ఎస్సైలు, బ్యాచిమేట్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ విభాగం నేతలు విస్తృత ప్రచారం



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండలం కొత్త కోటలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఉరవకొండ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని వైస్సార్సీపీ మైనారిటీ విభాగం నేతలు నియోజకవర్గంలో విస్తృతంగా ఇంటింటికీ ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తు కే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ కు చెందిన పలువురు మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు తప్పనిసరిగా పేద విద్యార్థులకు కేటాయించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఫైట్ ఫర్ కాన్స్టిట్యూషనల్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు బండారు రాం పుల్లయ్య, పి హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మన్నెపాకుల మాధవ్ కోరారు. గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత సీట్లు కల్పించాలని కరపత్రాలను ఏడి బి నాగరాజు, సూపర్డెంట్ పి. సరళ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాధవ్, రాం పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలోని చాలా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు పేదలకు 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వడం లేదని, ప్రభుత్వం నిజం నిబంధనలను పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారమయంగా మార్చారని ధ్వజమెత్తారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి, రాప్తాడు ఇంచార్జ్ నల్లప్ప, రాప్తాడు కార్యదర్శి కరీం బాషా, నగర్ ప్రధాన కార్యదర్శి జగదీష్ నాయుడు, నగర కన్వీనర్ మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మండల వైసిపి బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర



డి.హిరేహాల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త మెట్టు గోవింద రెడ్డి ఆదేశాలు మేరకు మండల పరిధిలోని పులకుర్తి గ్రామము నందు సిసీ రోడ్లకు దాదాపు 10 లక్షల రూపాయల నిధుల సహకారంతో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర మాట్లాడుతూ పులకుర్తి గ్రామము నందు పలు కాలనీలు చాలా సంవత్సరాలుగా అధ్వానంగా రోడ్లు ఉండేవు కాలని ప్రజల విన్నపం మేరకు ఈ రోజు సిసి రోడ్డు పనులను ప్రారంభించిడం జరిగింది అని తెలిపారు. వైసిపి పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాయకత్వంలోని గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు వైసిపి పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలలో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతోపాటు, గ్రామాలలో మౌలిక వసతులను అభివృద్ధి పరచడం కోసం, అహర్నిశలు కృషి చేస్తున్నమన్నారు. గ్రామాల్లోని రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి మట్టి రోడ్లతో బురద మయమైన గ్రామాలు నేడు సిసి రోడ్ల పనులతో పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ లక్ష్మణ, రాముర్తి రెడ్డి, సున్నం జంభన్న, జయరామ్, విరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమోటప్ప మృతదేహానికి నివాళులర్పించిన మెట్టు గోవింద రెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మెచ్చిరి గ్రామం వాస్తవ్యులు వైసీపీ సర్పంచ్ కలవల్లి ఉలేమ్మ వారి మామ పెద్దమోటప్ప స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకొన్న వెంటనే రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి పెద్దమోటప్ప పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో రాయదుర్గం మండలం వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ సిలిండర్ పేలి ఒకరికి గాయాలు



విడపనకల్లు, మేజర్ న్యూస్ : విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో వంట గ్యాస్ సిలిండర్ పేలి ఒకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటనతో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వన్నూరప్ప అతని భార్య ఇద్దరు గ్రామంలో ఓ చిన్నపాటి హెూటల్ నిర్వహించేవారు. గురువారం సాయంత్రం 6 గంటల 15 నిముషాలు సమయంలో టీ చేస్తుండగా మంట సరిగా రాకపోవడంతో గ్యాస్ పైపు తీసి క్లీన్ చేసి మరలా బిగించి స్టౌవ్ వెలిగించాడు. అది మండుతూ ఒక్క సారిగా మంటలు వ్యాపించి సిలిండర్ నుండి మంటలు వచ్చి పేలిపోయింది. ఆ సమయంలో వన్నూరప్ప కొంచెం దూరంగా ఉండటంతో చేయి కాలి తీవ్రంగా గాయపడ్డాడు. పెద్ద ప్రమాదం నుంచి బయట పడ్డాడు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు. హెూటల్ మెత్తం ధ్వంసం అయింది. పాల్తూరు ఎస్ఐ తిప్పయ్య నాయక్ ఘటనపై విచారిస్తున్నారు.

## డ్రిప్పు వైర్లు, ఆముదం పంట అగ్నికి ఆహుతి... 3లక్షల రూపాయలు ఆస్తి నష్టం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ప్రమాదవశాస్తూ నిప్పు అంటుకోవడంతో ఆముదం పంట మరియు డ్రిప్పు వైర్లు, పరికరాలు అగ్నికి ఆహుతైన సంఘటన మండల పరిధిలోని ఆవులెన్న గ్రామానికి చెందిన రైతు ఉప్పర తిప్పేస్వామి తోటలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ తనుకున్న ఏడు ఎకరాలు వ్యవసాయ తోటలో ఆముదం పంట సాగు చేశానని సాయంత్రం ప్రమాదవశాస్తూ నిప్పంటుకోవడంతో ఆముదం పంటకు నీరు అందించే డ్రిప్పు వైర్లు, పరికరాలు నిప్పు అంటుకోవడంతో కాలి బూడిదయ్యాయి. వెంటనే కళ్యాణ్ దుర్గం ఫైరింజన్ కు సమాచారం అందించడంతో ఫైర్ ఇంజన్ రావడంతో అప్పటికే ఆముదం పంట డ్రిప్ వైర్లు పరికరాలు పూర్తిగా కాలీ బూడిదయ్యాయని దాదాపు మూడు లక్షలు నష్టం వాటిల్లిందని రైతు ఉప్పర తిప్పేస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి నష్ట పరిహారం అందించి ఆదుకోవాలన్నారు.

# పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఇటుక బట్టీలు, భవన నిర్మాణాల కార్మిక కుటుంబాలు పనిచేసే ప్రాంతాలలో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టాలన్నారు. మార్చి 3 న పోలియో చుక్కలు వేయించుకోలేక మిగిలిన పిల్లలను మార్చి 4 ,5 వ తేదీలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. తల్లిదండ్రులు కూడా 5 ఏళ్ల వయసు గల ప్రతి చిన్నారికి పోలియో మోతాదు ఇప్పించాలని, పోలియో చుక్కలపై ఎటువంటి అనుమానాలు ఊహించుకోరాదన్నారు. పోలియో చుక్కలు వేసిన తర్వాత ఏమైనా ఇబ్బందులు కలిగితే వెంటనే వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి సిబ్బంది ,ఆశా వర్కర్స్, డిఆర్డిఏ వెలుగు స్వయం సహాయక బృందాలు, మెప్మా, ఏఎన్ఎంలు,పల్స్ పోలియో కార్యక్రమం గురించి ముందుగానే ప్రజలకు తెలియజేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తొలిరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఆయా పల్స్ పోలియో కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా , పారిశుద్ధ్య పనులు అవసరమైన మేరకు అన్ని వసతులు సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవతో చర్యలు చేపట్టాలని, గ్రామ, మండల ,జిల్లా స్థాయిలో పల్స్ పోలియో కార్యక్రమం తాసిల్దార్లు, ఎంపీడీవోలు ప్రారంభించే విధంగా ఆదేశాలను జారీచేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ సూచించారు. ఈ అంశంలో జిల్లా పరిషత్ సీఈవో ,జిల్లా పంచాయతీ అధికారి దృష్టి సారించాలన్నారు. రైల్వే, బస్సు స్టేషన్ల లో మరియు పెనుగొండ సబ్ కలెక్టర్ పరిధి ఇతర రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఆయా మున్సిపాలిటీలలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు, పోస్టర్లు, బ్యానర్ల ఏర్పాటు , ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కూడా పల్స్ పోలియో కార్యక్రమం పై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని రెడ్ క్రాస్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, ఆర్డిటి తదితర స్వచ్ఛంద సేవా సంస్థలను భాగస్వామ్యం చేసి జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం జయప్రదం అగుటకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఐదు సంవత్సరాల వయసు కలిగిన పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డిఎంహెచ్ ఓ ఎస్. వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ సుమారు 2,30,501 పోలియో డోసులు రావడం జరుగుతోందని, వివిధ స్థాయిలో జిల్లాలోని ఆరు మునిసిపాలిటీలు మరియు గ్రామీణ ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమంలో 8343 మంది సిబ్బంది పాల్గొంటున్నారని, 194 రూట్లలో 11, 526 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని, 193 వాహనాలు ఏర్పాటు చేశామని, 2037 బూత్ లను ఏర్పాటు చేశామని, 159 హైరిస్కు ప్రాంతాలను గుర్తించడం జరిగిందని సమావేశంలో వివరించారు. “ ప్రతిసారి రెండు చుక్కలు పోలియో పై నిరంతరంగా విజయం”అనే ప్రచార వాల్ పోస్టర్ స్టిక్కర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. కృష్ణయ్య,డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, డిసీహెచ్ఎస్ డా.తిప్పేంద్ర నాయక్, ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన్, సర్వేలెన్సు అధికారి డా. భవాని, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డా.మంజువాణి డా. సెల్వియ, డా. నివేదిత, డా. కుళ్లాయప్ప నాయక్, జిల్లా ప్రజా ఆరోగ్య అధికారి వీరమ్మ, సి.హెచ్.ఓ. కుమార్ రెడ్డి, ట్రాన్స్ కో, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశంనకు హాజరైన మెట్టు గోవిందరెడ్డి



డి హిరేహల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రము నందు దివంగిత ముఖ్యమంత్రి డా వైయస్ రాజశేఖరరెడ్డి అభిమాని నాయకుడు శంకరప్ప నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మాజీ ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి విచ్చేసి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైసిపి నాయకులు మురళి మోహన్ రెడ్డి, సింగాడి జగదీశ్, మైనార్టీ నాయకులు రహంతుల్ల, మంజు, శివారెడ్డి, కో అప్షన్ సభ్యుడు హభి బుల్ల, గౌసిద్ద తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ట్రాక్టర్ ఢీ : ఒకరు మృతి



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండలం రామనగర్ నందు ద్విచక్ర వాహనం డాక్టర్ ఢీ కొట్టడంతో తిప్పేస్వామి (38) మృతి చెందిన సంఘటన గురువారం కనేకల్ నందు చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాయదుర్గం మండలం వీరాపురం కి చెందిన తిప్పేస్వామి మరియు అంజి అనే ఇద్దరు బుల్లెట్ మీద కనేకల్ నుండి తిరిగి వీరాపురం పోతుండగా రామనగర్ నందు క్రాసింగ్ నుండి కనేకల్‌కు వస్తున్న డాక్టర్ను ఢీకొట్టడంతో తిప్పేస్వామి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిస్తున్నామని పోలీస్ లు తెలిపారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి - హర్షవర్ధన్ రెడ్డి



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్ కమ్మ వీధి టీచర్స్ కాలనీ వివిధ కాలనీలో తాడిపత్రి ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి వివిధ కాలనీలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి చూసి జగన్‌ను పట్టం కట్టాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, బోగలకట బ్రహ్మానందరెడ్డి, పంచకట్టు వెంకటరామిరెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చు పరిమితికి మించకుండా చూడాలి

మొదటి పేజీ తరువాయి

ప్రతి అంశంపై అధికారులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎక్స్పెండిచర్ సున్నిత మైన నియోజకవర్గాలలో మరింత జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో అకౌంట్స్ ఏర్పాటు చేయాలని, ఎన్నికల విధులపై ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం ఏఈవోలు మరియు అకౌంటింగ్ అధికారులు సన్నద్ధం కావాలన్నారు. ప్రతిరోజు రిపోర్టు ఎలా ఏ ఫార్మేట్‌లో పంపించాలి, ఆర్ఓ ఎన్ని రోజులకు ఒకసారి తనిఖీ చేస్తారు, తదితర అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ఒకసారి ఎన్నికల విధులు కేటాయించిన తర్వాత వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే నోడల్ అధికారులతో సంప్రదించాలన్నారు. అభ్యర్థులు ఎవరు, వారి వ్యయ ఖర్చులు ఎలా ఉన్నాయి అనేది పరిశీలించాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు కొత్త రకాల మార్గాలు వెతుక్కునే అవకాశం ఉంటుందని, వ్యయ ఖర్చులపై నిత్యం దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎక్స్పెండిచర్ మానిటరింగ్ నోడల్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఆడిట్ ఆఫీసర్ ఇందిర, లోకల్ ఫండ్ ఆఫీసర్ శివారెడ్డి, జిల్లా కోపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ నాగరాజులు శిక్షణ నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఏఈవోలు మరియు అకౌంటింగ్ టీమ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పలు వివాహాలకు హాజరైన టిడిపి నాయకులు

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండలంలోని పలు వివాహాలకు తాడిపత్రి టిడిపి ఇంచార్జ్ జేసి అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. మండల పరిధిలోని చింతలయపల్లిలోని కొత్త వెంకటరమణ స్వామి దేవాలయంలో రాహుల్, రమ్య వివాహ వేడుక అశ్విత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే మండల పరిధిలో తిరునాంపల్లి గ్రామంలోని కాకర్ల రాజారెడ్డి తొలిప్రేమ దంపతుల కుమారుడు అనిల్ కుమార్ రెడ్డి, శ్వేతా రెడ్డి దంపతులను జేసీ అస్మిత్ రెడ్డి, చవ్వా గోపాల్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బైక్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాగిరెడ్డి, ఓగేటి, శ్రీరంగా, గండికోట లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు.

# టిడిపి ప్రభుత్వంతోనే అన్ని విధాల పేద ప్రజలకు అభివృద్ధి

## కలిసికట్టుగా పని చేద్దాం...

**జగన్ ప్రభుత్వాన్ని తరిమికొడతాం : టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** పేద ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే టిడిపి ప్రభుత్వం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో గురువారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ హాజరయ్యారు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని పయ్యావుల కేశవ్ కు గజమాల వేసి స్వాగతం పలికారు. ముందుగా ఊరు ముందర ఉన్న మారమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని, అధికారంలోకి వచ్చిన తర్వాతఅర్హులైన ప్రతి ఇంటింటికి గ్యాస్ సిలిండర్లు రైతులకు సంవత్సరానికి 20000రూపాయలు ప్రతి నిరుద్యోగ విద్యార్థికి 3000రూపాయలు ప్రతి ఇంటింటికి కులాయి వేయించి అన్నివిధాల ఆదుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రతి ఇంటి దగ్గర కేశవ్ కు మహిళలు బొట్టు పెట్టి స్వాగతించారు. 50రోజుల్లో జరిగే ఎన్నికలలో జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారని అలాగే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు రామసాగరం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం : లీలా లక్ష్మారెడ్డి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్న ఎస్కె చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనలు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కుందుర్పి మండలంలో ప్రజాగాయకుడిగా, సామాజిక బాధ్యతగల కళాకారుడిగా అనేక సంవత్సరాలుగా విద్యార్థులలో చైతన్యం నింపడానికి, పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేస్తున్నా లెనిన్ బాబు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తనుజన్మించిన ప్రాంతంలో అనేకసేవా కార్యక్రమాలను స్ఫూర్తిదాయకంగా నిర్వహించడం అభినందనీయమని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ వ్యవస్థాపకులు శ్రీమతి లీలా లక్ష్మారెడ్డి అన్నారు. సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లెనిన్ బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం ఒకలక్ష యాభైవేలు రూపాయల చెక్కును విరాళంగా అందిచారు. ట్రస్టు వ్యవస్థాపకుడు ఎస్కే లెనిన్ బాబు మాట్లాడుతూ 15 సంవత్సరాల క్రితం తాను మొదలు పెట్టిన విద్యార్థీ ఆలోచించు కార్యక్రమం నుండి నేడు స్థాపించిన సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వరకు ఎన్నో సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించడమే కాకుండా, ఆర్థికంగా కూడా వెన్నుదన్నుగా నిలబడిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు శ్రీలక్ష్మారెడ్డి, శ్రీమతి లీలాలక్ష్మారెడ్డి దంపతులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుందుర్పి మండల వ్యాప్తంగా విద్యార్థుల మంచి భవిష్యత్తుకు విలువల బడులు, నిరుద్యోగ మహిళలు, యువత స్వయం ఉపాధి కొరకు స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణ కొరకు వేలాది మొక్కలు నాటుతూ ముందుకెళుతున్నామని, ఇందుకు మానవతా మూర్తులందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

# మంచి పాలన కావాలంటే టిడిపిని గెలిపించండి : జేసీ అస్మిత్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని గురువారం తాడిపత్రి టిడిపి ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలపై ఆరా తీశారు. కోటవీధి బలబద్ర కాలనీతో పాటు ఆరు గ్యారెంటీ హామీలను తెలియజేస్తూ మంచి పరిపాలన కావాలంటే టిడిపిని గెలిపించినట్టు ఓటర్లను అభ్యర్థించారు. వివిధ సమస్య లేదని ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కార దిశగా చేపడతామని జేసీ అస్మిత్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, చవ్వా గోపాల్ రెడ్డి, గండికోట లక్ష్మణ్, నారాయణస్వామి, మధురాజు, బొట్టు శేఖరు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ సెలబ్రేషన్ ఆఫ్‌లర్నింగ్ (విజ్ఞాన ప్రదర్శన) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కార్తీక్ రెడ్డి ఎస్ఐ శివ పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆధునిక విద్యా బోధనలో అనేక మార్పులు వచ్చాయని పఠనము కంటే దృశ్యం మాధ్యమం ఎంతో ప్రయోజకరమైనదనిమనందరికీ తెలిసిన వాస్తవం, విద్యార్థులకు ఆయా అంశాల మీద జిజ్ఞాస రేకత్తించి గ్రహణశక్తిని పెంపొందించి పాఠ్య పుస్తకాల మీద సిలబస్ మీద ఆసక్తి కలిగించడానికి శ్రీనివాస్ విద్యానికేతన్ పాఠశాల వారు నర్సరీ నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులచే విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేయడం గర్వకారణం అన్నారు ఈ విజ్ఞాన ప్రదర్శనలో మీరు మీ పిల్లలు చూడడం ద్వారా విద్యార్థులు ఆయా అంశాలు మీద అవగాహన కలుగుతుందన్నారు విజ్ఞాన ప్రదర్శన ద్వారా విద్యార్థులను సాటిలేని మేటి విద్యార్థులుగా తీర్చిదిద్దుటకు ఉపయోగపడుతుందని తెలిపారు విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుటకు పలు రకాల వర్కింగ్ మోడల్ ఉపాధ్యాయులు విద్యార్థులచే ఎంతో శ్రమించి చేయడం గర్వకారణం అన్నారు. ఇది విజ్ఞాన ప్రదర్శన కాదని ఇది పట్టణాల్లో ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్ లాగా ఉందని కొనియాడారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన 150 వైజ్ఞానిక నమూనాలను సందర్శించి వాటిని గురించి విద్యార్థులచే తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎఎటి వారు నిర్వహించిన పరీక్ష లో జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన సంహిత చౌదరి(8వ ర్యాంక్) అనూష (11వ ర్యాంక్) హరిణి (16 వ ర్యాంక్) మరియు జన విజ్ఞాన వేదిక నిర్వహించిన సైన్స్ విజ్ఞాన పరీక్ష చెకుముకి నందు మండల స్థాయిలో ప్రథమ బహుమతి జిల్లా స్థాయిలో మూడో బహుమతి సాధించిన విద్యార్థులకు హరికృష్ణ, రోజా, కార్తీక్ నాయక్ లకు ఎస్ఐ శివ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు సుమా సిబ్బంది ప్రతాప్, వన్నూరు స్వామి, శ్రీనివాసులు, నరేష్, గీత, అరుణ, నిర్మల, పూర్ణిమ, మాధవి, శ్రీనిజ, శాంతి, శోభ, వసంత తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ విష్లమలై లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## సాంప్రదాయబద్ధంగా ధ్వజారోహణ కార్యక్రమం





**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండల మల్లాపురం పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ విష్లమలై లక్ష్మీ నరసింహ స్వామి 28వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ధ్వజారోహణ కార్యక్రమంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ఉదయం క్షేత్ర మూలవిరాట్ పరివార దేవతా సహిత పంచామృతాభిషేకం శ్రీ భాగవత వాసుదేవ పుణ్యాహం రక్షాబంధన్ అంకురార్పణ కలశ స్థాపన ఆరాధన ధ్వజారోహణ బేరి తాడన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు బజాజ్ డజారోహణ కార్యక్రమానికి బళ్లారి తాటికొండ కుమార్ స్వామి కుటుంబ సభ్యులతో పూజా కార్యక్రమాలు నిత్యారాధన విశ్వక్సేన వాస్తు హెూమములు నిత్య బలిహరణ సాయం సేవారాధన నిర్వహించారు. శ్రీవారినిచ్చాయి తాంబూల స్వీకారం అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద గావించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేడు శుక్రవారం శ్రీవారి కల్యాణోత్సవం ఉచిత సామూహిక వివాహాలు, శనివారం స్వామివారి బ్రహ్మరథోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఆలయ కమిటీ అధ్యక్షులు బిటి తిప్పే స్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారి జివిన్ నరసింహులు, ఉప కోశాధికారి ఎస్ ఆర్ ఎస్ సత్యనారాయణ, కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్, అకౌంటెంట్ వెంకటేశులు, సభ్యులు గురునాథ్ రెడ్డి, కమలాక్షుడు రామిరెడ్డి, వెంకట్ రెడ్డి, బాలయ్య, కరెంటు నరసింహులు, తిమ్మారెడ్డి, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట





**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీలక్ష్మీ నారాయణ స్వామి నూతన రాతి దేవాలయ నిర్మాణం నందు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం కనుల పండగ వైభవంగా ప్రారంభోత్సవం శ్రీ త్రిదండి రామానుజన్ జీయర్ స్వామి వారు చేతుల మీదుగా జరిగినది. ఆలయ వ్యవస్థాపకులు తలారి పరశురాముడు, శకుంతల దంపతులు వీరి కుటుంబ సభ్యులచే పూజా కార్యక్రమంలో జరిగినవి. పెద్ద సంఖ్యలో భక్తాదులు ప్రజలు స్వామి అమ్మవారి సేవకు రావడం జరిగినది. అనంతరం త్రిదండి రామానుజన్ జీయర్ స్వామి మాట్లాడుతూ నారాయణ అనే అష్టాక్షరి మంత్రం జపిస్తే చాలు అష్టాదశ పురాణాలను పట్టించినంత ఫలం దక్కుతుందని నారాయణస్వామి నామం తలుచుకుంటే చాలు మంచి విముక్తి లభిస్తుందని చెప్తారు. ఇలాంటి దివ్య మహత్తు ఉన్న నారాయణ స్వరూపంలో శ్రీమహావిష్ణువు ఎంతో అరుదుగా ప్రకటితమవుతాడు అలా లక్ష్మీనారాయణ స్వామి కొలువుదీరిన విశిష్ట వైష్ణవ క్షేత్రం అవుతుందని ఒక్కొక్క యుగములో ఒక్కొక్క అవతారంలో దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం స్వామి ఒక్కొక్క యుగాల్లో 10 అవతారాలు నిర్వహించారు. మూర్తికి సంబంధించిన ఆలయాలు అత్యంత అనుదైన ఈ నేపథ్యంలో పరిష్కారమైన దివ్య క్షేత్రం అవుతుందని అన్నారు. ఆలయ వ్యవస్థాపకులు పరశురాముడు ఎన్నో జన్మల పుణ్యఫలంతో ఈ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నిర్మాణం చేయడం జరిగినది. ఇలాంటి చేయడం వలన అందరికీ ప్రశాంతత ఆధ్యాత్మికత నెలకొంటుందని అన్నారు. అనంతర పరశురాముడు మాట్లాడుతూ 14 భూమండలాల ఆదిదేవుడు శ్రీహరి సమేతగా దివి నుండి భూవికి దిగివచ్చి మనందరికీ స్వామి అమ్మ వారి దర్శన భాగ్యాన్ని అందరికీ అందించి ఆ స్వామి అమ్మవారి ఇంతటి పుణ్యకార్యాన్ని మా చేత చేయించినందుకు సర్వదా ఆ దేవదేవునికి ఎల్లవేళలా సేవ చేసుకుంటామని గత మూడు సంవత్సరాల కష్ట ఫలితం నేడు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నిర్మాణం పూర్తయి ఇంత పెద్ద ఎత్తున ప్రజలకు భక్తాదాలకు స్వామివారిని కనులారా దర్శించి స్వామి వారి కృప పొందినందుకుధన్యవాదాలు తెలియజేస్తూ ఇది అందరి దేవాలయం భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలం బుగ్గ శివ సాయి గురూజీ ఎమ్మెల్యే అల్లుడు మంజునాథరెడ్డి, పత్తి హిమబిందు, కేసీ హరి, కావడి స్వామి, పెద్దలు గురువుల స్వామీజీలు పెద్ద సంఖ్యలో ప్రజలు భక్తాదులు పాల్గొనడం జరిగినది.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యం



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యం అంటూ తాడిపత్రి పట్టణం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం పర్యటించారు. ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని నంద్యాల రోడ్డు ప్రాంతంలో పర్యటిస్తూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా చేరాలంటే మరొక్కసారి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు.ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, పాల్గొన్నారు.



## ధర్మవరంలో వైసీపీకి మరో భారీ షాక్

**- వైసిపి కీలక నేతలు టిడిపిలో చేరిక**

**- రానున్న రోజుల్లో మరిన్ని వలసలు చూస్తారు - పరిటాల శ్రీరామ్**

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం నియోజకవర్గంలో వైసీపీకి దెబ్బ మీద దెబ్బ పడుతోంది. మొన్నటికి మొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరగా.. తాజాగా 14వ వార్డుకు చెందిన కొందరు కీలక నాయకులు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. శ్రీరామ్ వారందరికీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో కురుబ సంఘం రాష్ట్ర సెక్రటరీ బండి వెంకటేష్ అలాగే నగేష్, యశ్వంత్, బాలకృష్ణ, హరి, సుబ్బు, సుబ్రహ్మణ్యం, అభి, సూరి, చలపతి, రాము, నారాయణ స్వామి, సంతోష్, రాజేష్, అశోక్ తోపాటు మొత్తం 25కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీలో ఉన్న ఆధిపత్య పోకడలు.. అక్కడ నేతలు వ్యవహరిస్తున్న తీరు తమకు నచ్చక తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు స్పష్టం చేశారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరాలనుకున్న వారికి ఎప్పుడు తలుపులు తెరిచే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని శ్రీరామ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కంతం కాటమయ్య మున్సిపల్ మాజీ చైర్మన్ బీరేగోపాలకృష్ణ , భీమినేని ప్రసాద్ నాయుడు, పరిశే సుధాకర్ పాల్గొన్నారు.

## వికలాంగురాలైన మహిళపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి 5 సంవత్సరాల జైలు శిక్ష

**- రూ 5 వేల జరిమానా... రూ .1 లక్ష బాధితురాలికి పరిహారం చెల్లించాలని తీర్పు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వికలాంగురాలైన ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ 5 వేల జరిమానా... రూ .1 లక్ష బాధితురాలికి పరిహారం చెల్లించాలని అనంతపురం నాల్గవ ఏడిజె జడ్జి కోర్టు తీర్పు వెలువరించింది. వివరాలు... కూడేరు మండలం గొట్కూరు గ్రామానికి చెందిన హనుమంతు(55) ఓ వికలాంగురాలైన మహిళపై 29-12-2019 తేదీన అత్యాచారం చేశాడు. ఈమేరకు ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్సై యువరాజు కేసు క్రైమ్ నెంబర్ 172/2019 అండర్ సెక్షన్ 376 ఐపీసీ నమోదు చేశారు. సి.ఐ కృష్ణారెడ్డి సమగ్రంగా దర్యాప్తు చేపట్టి కోర్టుకు నివేదిక సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన అనంతపురం నాల్గవ ఏడిజె జడ్జి కోర్టు జడ్జి శోభారాణి హనుమంతుకు 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ 5 వేల జరిమానా... రూ .1 లక్ష బాధితురాలికి పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. దర్యాప్తు అధికారి కృష్ణారెడ్డి, యువరాజులను, ఏపిపి సుజన, కోర్టు ఏఎస్సై ఓబుళపతిలను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

## నూతన విద్యుత్ ఉపకేంద్రానికి భూమిపూజ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :మండలం సెంట్రల్ యూనివర్సిటీ జంతులూరు గ్రామం దగ్గర రూ. 2.8 కోట్లతో నిర్మించబోతున్న నూతన విద్యుత్ ఉపకేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు సాంబశివారెడ్డి, శింగనమల వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు భూమి పూజ చేసారు. ఈ ఉపకేంద్రం వల్ల జంతులూరు, నీలం పల్లి, రెడ్డిపల్లి, చెదళ్ల, గ్రామాలకు మరియు సెంట్రల్ యూనివర్సిటీ, గ్రామాల రైతులకు వ్యవసాయ ఫీడర్లపై ఓవర్ లోడ్ తగ్గి, లో వోల్టేజ్ సమస్య తీరనున్నట్లు తెలిపారు. .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భాస్కర్, వైస్ ఎంపీపీ రామ్ గోపాల్, ట్రాన్స్కో ఏఈ ప్రతాప్ , చెదల్ల సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, లక్ష్మిరెడ్డి, నరేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్ ఫలితాలు విడుదల

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కె ఎస్ ఎన్ మహిళా డిగ్రీ కళాశాల డిసెంబరు, జనవరిలో జరిగిన మొదటి సంవత్సర సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శంకరయ్య, వైస్ ప్రిన్సిపల్ ఎస్. లక్ష్మి రంగయ్య, కళాశాల కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినర్స్ డాక్టర్ శివ శంకర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఫర్వీన్, ముఖ్యఅతిథిగా ఎస్కేయూ విసి హుస్సేన్ రెడ్డి , హెచ్ ఓ డి లు గురువారం గురువారం విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కె ఎస్ ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యుజిసి స్వతంత్ర ప్రతిపత్తి హోదాను 2023 మే లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన నూతన విధానం మేజర్ ,మైనర్ సబ్జెక్టులలో డిసెంబరు జనవరి నెలలో నిర్వహించిన పరీక్షలలో 483 మంది విద్యార్థులు రాయిగా 380 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. బిఏ డిగ్రీలో 48 శాతం, బీకాంలో 86.47 శాతం, బిఎస్సి లో 86.80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.



## సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా : ఎస్పీ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :**రానున్న పార్లమెంటు, శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముందస్తు జాగ్ర త్తలు, సమస్యాత్మ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా, ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని మంగళ మడక, స్థానిక బాలుర, బాలి కోన్నత పాఠశాలలో నీ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఎన్ని కల, పోలింగ్ సమయా లలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు, అల్లర్లు వివా దాస్పద చర్యలు జరగ కుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కార్యక్రమం పూర్తయ్యేలా తగు భద్రతా చర్యలు , అల్ల ర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ రోజున ప్రజల సౌకర్యార్థం, తగు రక్షణ నిమిత్తం చర్యలు చేపడతామన్నారు. ఓటర్ల సౌకర్యార్థం నీడ కల్పించడానికి, షామియానాలు, త్రాగునీరు,



విద్యుత్ సౌక ర్యం, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రహరీల వివ రాలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక రాంపుల సౌకర్యం ఏర్పాటు వంటి వాటిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముది గుబ్బ పట్టణ సీఐ యతీంద్ర, రూరల్ సీఐ కృష్ణంరాజు నాయక్, ఎంఈఓ రమణప్ప, బి ఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శంఖారావం పూరించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

**- ఖాద్రి నృసింహాలయంలో కందికుంట దంపతులు పూజలు**

కదిరి, మేజర్ న్యూస్ :కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఎన్నికల శంఖారావాన్ని గురు వారం ప్రచార కార్యక్ర మాన్ని మొదలుపె ట్టారు. మొదటగా పట్టణంలోని శ్రీమతి ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి కందికుంట యశోదా దేవి స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామి వారి అనంతరం ఆల య ప్రధాన అర్చకులు ఏవి నరసిం హాచార్యు లు, ఇతర అర్చకులు ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట దంపతు లను ఆశీర్వచనాలు పలికారు. అనంతరం ఆనవాయితి మేరకు నియోజకవర్గ పరిధి లోని తలుపుల మండలం సంగటివా రిపల్లి నుండి ఎన్నికల ప్రచారాన్ని కందికుంట వెంకట ప్రసాద్ ప్రారం భించారు.

**తలుపుల షర్ఫుద్దీన్ దర్గాలో కందికుంట ప్రత్యేక ప్రార్థనలు**

తలుపుల మండల కేంద్రంలోని కుమ్మరపేటలో ఉన్న హజరత్ షర్ఫోద్దీన్ రహమతుల్లా దర్గాలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొ న్నందుకు తలుపుల మండలానికి రాగా,



నాయకులతో కలిసి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, బండారు మనోహర్ నాయుడు డైమండ్ ఇర్ఫాన్, మహిళా నాయకు రాలు పర్వీన్ భాను ,చంద్రశేఖర్ తో పాటు తెలుగుదేశం పార్టీ కదిరి, తలుపుల మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి..

**- పోలింగ్ కేంద్రాలవద్ద మౌలికసదుపాయాలు ఉండాలి**

**- జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి**

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికల శ్రీ సత్యసాయి జిల్లాలో సమసాత్మకమైన పోలింగ్ కేంద్రాలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా గురువారం జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాలలో కచ్చితంగా మౌళిక సదుపాయాలు ఉండాలని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని, జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి పోలీస్ అధికారులకు ఆదేశించారు. గురువారం, ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని తాడిమర్రి, బత్తలపల్లి, ముదిగుబ్బ ఏకపాదం పల్లి, మాల్యవంతం అప్రా చెరువు, , మంగలమడక, ముదిగుబ్బ, పట్నం,ప్రాంతాలలో ఉన్న పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ గారు పరిశీలించారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ పోలింగ్ కేంద్రాల లో ఎంతమంది ఓటర్లు ఉన్నారు, విషయాలను



పోలీస్ అధికారులతో ఆరాదిశారు .ఆ సమయంలో తీసుకోవ లసిన భద్రత పరమైన చర్యలు, గురించి ఎస్పి అధికారులకు సూచించారు., ఎస్పి వెంట ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, ముదిగుబ్బ సిఐ, కృష్ణం రాజు నాయక్, ఎస్సై లు నాగ స్వామి, శ్రీనివాసులు, నరసింహులు, తదితరు లు పాల్గొన్నారు.

### వేధింపులు తాళలేక

## భర్తనే హతమార్చిన భార్య..

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : భర్త వేధింపులు తాళలేక భర్తనే హతమార్చిన భార్య ఉదంతం మం డల పరిధిలోని సీతారాంపల్లి గ్రా మంలో నెలకొన్నది. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ సీతారాం పల్లి గ్రామంలో భర్త విశ్వ నాథరెడ్డి, భార్య ధనలక్ష్మి జీవనం కొనసాగించేవారు. భర్త తాగుడుకు బానిసై ఎన్నో రకాలుగా భార్య ధనలక్ష్మిని వేధింపులకు గురి చేసేవాడని తెలిపారు. భార్య ధనలక్ష్మి సహనమును కోల్పోయి భర్త విశ్వనాథరెడ్డిని గొంతును టవల్తో చుట్టి, తలను బండరాతికి కొట్టింది. దీంతో అధిక రక్తస్రావం కావడంతో భర్త విశ్వనాథరెడ్డి(38) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు బంధువులు రూరల్ పోలీస్ స్టేషన్కు సమాచారం అందించగా, రూరల్ ఎస్సై నరేంద్ర సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన విషయాన్ని తెలుసుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. భార్య ధనలక్ష్మిని అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. మృతునికి 8 సంవత్సరాల భరత్ రెడ్డి, నరేందర్ రెడ్డి అను కుమారులు కలరు.



## కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండల కేంద్రంలో మళ్లీ మన మడకశిర కార్యక్రమం లో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అన్వర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఆశీర్వాదం చేయాలని అభ్యర్థి సుధాకర్ విజయం కోసం హస్తం గుర్తుకు ఓటు వేయవలసినదిగా ప్రచారంలో కోరారు. ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో రొళ్ల పంచాయతీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# అందరికీ ఇళ్లు..ఎక్కడ ఇచ్చావో చూపించు జగన్ రెడ్డి

**-ఏ గ్రామానికి వెళ్లినా ఇళ్లు, ఇంటి పట్టాల విషయం చెబుతున్నారు**
**-ముందు గ్రామాలకు తాగునీరు అందించండి**
**-పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇంటి పట్టాలు అందజేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితి ఏంటో తెలుసా? అని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ నిలదీశారు. ధర్మవరం రూరల్ మండలం సిసి కొత్తకోట గ్రామంలో ఆయన బాబు సూపర్-6 కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి ఇంటింటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన దృష్టికి సమస్యలు తీసుకొచ్చారు గ్రామంలో తాగునీటి సమస్య ఉందని అలాగే డ్రైనేజీ సమస్య కూడా ఉందన్నారు. గ్రామంలో కొంతమందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ చాలామందికి ఇంకా అవి అందలేదన్నారు. తాము ఏ గ్రామానికి వెళ్లినా ఇళ్లు లేదన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకు వస్తున్నారని.. దీనికి ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుంది అని నిలదీశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదవానికి ఇంటి పట్టా ఇవ్వడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యతను తీసుకుంటామని స్పష్టం చేశారు. మినీ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని తెలుగుదేశం పార్టీ అమలు చేస్తుందని.. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని ఈ మేనిఫెస్టో తయారు చేసినట్లు తెలిపారు. మరో రెండు నెలల్లో ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దీనినేని విజయసారథి చౌదరి, రాంపురం శీనా, చిగిచెర్ల రాఘవ రెడ్డి, గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీడియాపై తెగబడుతున్న సైకో గ్యాంగ్ : బీకే పార్థసారథి

**-ప్రశ్నించే గళం అంటే జగన్ రెడ్డికి వణుకు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బి కే పార్థసారథి మాట్లాడుతూ ఓటమితో పాటు పరాభవం ఖాయమని తెలిసి ఉద్దేశపూర్వకంగానే మీడియా సంస్థలు ప్రతినిధులపై వైసీపీ రౌడీ మూతాతో జగన్ రెడ్డి దాడులు చేస్తున్నారని అన్నారు. చొక్కాలు మడత పెట్టండి అంటూ జగన్ రెడ్డి సభలో రెచ్చగొట్టే వాక్యాలు చేయడంతో వైసిపి కార్యకర్తలు మీడియా ప్రతినిధులు మీడియా సంస్థలపై దాడులకు పాల్పడుతున్నారు. జగన్ రెడ్డి ప్రతి సభలోను ఈనాడు ఆంధ్రజ్యోతి టీవీ5 మీడియా పేరెత్తకుండా సభ ముగించ లేదంటే ఆ పత్రికలపై ఆయనకు ఎంత అక్క ఉందో అర్థం అవుతుందని తెలిపారు. నియంతకు, నిరంకుశత్వ పాలకులకు ప్రజాస్వామ్యంలో చోటు లేదు ఇలాంటి వారు కాలగర్భంలో కలిసిపోక తప్పదు అంటూ మండిపడ్డారు. పత్రికలపై దాడి చేయించమని జగన్ రెడ్డి ఉసుగల్పుతున్నారంటే రాబోయే రోజుల్లో సాక్షి పత్రిక మీడియా విలేకరులకు భద్రత లేకుండా చేస్తున్నట్లే జగన్ రెడ్డి అవినీతి అక్రమాలు భూకబ్జాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తున్నారని మీడియాపై దాడులు చేస్తున్నారు. మీడియాపై దాడి అంటే ప్రజాస్వామ్య గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అందుకే ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి కళ్యాణ్, వెంకట్ రెడ్డి, నరేష్, అశ్వర్థ, జిరాక్స్ సీనా, వెంకటేష్, గంగిరెడ్డి, బిల్లా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్‌సీపీ విజయానికి సైనికుల్లా పనిచేద్దాం

**-కార్యకర్తలే మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం**
**-పరిగి మండల వ్యాప్తంగా పలు పంచాయతీలలో సమీక్ష సమావేశాలు నిర్వహించిన మంత్రి ఉషాశ్రీచరణ్**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండల పరిధిలోని కొడిగెనహళ్ళి, మోద పలు పంచాయతీలలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు, పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి ఉషాశ్రీచరణ్ పంచాయతీ స్థాయి సమీక్ష సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తూ సైనికులుగా పనిచేసి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన అందిస్తున్న మన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం అని పిలుపునిచ్చారు.

# పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్స్ బుక్స్ పంపిణీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ బుక్స్ పంపిణీ అనేది ఒక వరం లాగా మారడంతో పాటు మంచి మార్కులు పొందే అవకాశం ఉందని వార్డ్ ఇంచార్జ్ కోటిరెడ్డి బాలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సుందరయ్య నగర్ లో గల శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బాలిరెడ్డి చేతుల మీదుగా మోడల్ టెస్ట్ పేపర్స్ బుక్స్ ను పంపిణీ చేశారు. హెచ్ఎం లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ బుక్స్ కు అయ్యే ఖర్చును విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని కోటిరెడ్డి బాలిరెడ్డి తన సొంత ఖర్చుతో విద్యార్థులకు విద్యాదానం చేయడం గొప్ప విషయం అని తెలిపారు. అనంతరం బాలిరెడ్డి మాట్లాడుతూ మార్చి 10వ తేదీన ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులకు ఈ మోడల్ బుక్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని, అత్యధిక మార్కులు తేవడానికి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చుకోవడానికి ఎంతో సహకరిస్తుందని వారు తెలిపారు. కష్టపడి ఇష్టపడి చదివినప్పుడే మంచి మార్కులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పరీక్ష సమయంలో దగ్గర ఉన్నందున ఆటలకు, టీవీలకు స్వస్తి చెప్పి, చదువు మీదే చక్కటి శ్రద్ధ, ఆలోచన ఉంచాలని తెలిపారు. తదుపరి హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి ఈ మోడల్ బుక్స్ ను విద్యార్థులకు అందజేయడం పట్ల పాఠశాల తరఫున కోటిరెడ్డి బాలిరెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ శిక్షణ,

# ఉపాధి కల్పన టీడీపీతోనే సాధ్యం

**- సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిరుద్యోగ యువత లో తగిన స్కిల్స్ పెంచడానికి నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ఎంతో మందికి తగిన శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పించి వారి భవిష్యత్తు కోసం కృషి చేసింది అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదేనని, అందులో భాగంగా పెనుకొండ మండలం ఎర్రమంచి వద్ద కియా ఇండస్ట్రియల్ హబ్ లో నైపుణ్య కేంద్రం (ట్రైనింగ్ సెంటర్) దగ్గర సెల్ఫీతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఛాలెంజ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు పంచాయతీల్లో 'ప్రజా పోరు యాత్ర'



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో ప్రజా పోరు యాత్ర కన్వీనర్ ఎనుముల రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం మునుమడుగు పంచాయతీ, గుట్టూరు పంచాయతీలో ప్రచారం చేస్తూ ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ అవినీతి పాలన కేంద్ర పథకాలన్నీ నా పథకాలను చెప్పుకుంటూ స్టిక్కర్లే వేసుకొని అన్నీ నేనే చేస్తున్నను చెప్పుకుంటున్నా జగన్మోహన్ రెడ్డి ప్రజా పోరు యాత్రలో కేంద్రం ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న పథకాలు అన్ని ప్రజలకు పాంప్లెట్ ద్వారా క్యాలెండర్ ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇస్తున్నారని ప్రజలకు వివరిస్తూ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ ఎం రవి, మండల అధ్యక్షుడు మధుసూదన్, పట్టణ అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్, సీనియర్ నాయకులు హనుమంతు యాదవ్, గోవిందరాజులు పాల్గొనడం జరిగింది.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

**- ఎపి రైతు సంఘం, సిఐటియు నాయకులు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణ సీఐటీయూ కార్యలయంలో ప్రెస్ మీట్‌లో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని ఢిల్లీ సరిహద్దులలో రైతులు చేస్తున్న పోరాటం లో రైతులను శత్రువులగా చూస్తూ వారిని అడ్డుకోవడానికి అడుగు అడుగున ఆటంకం కల్గిస్తూ హర్యానా బిజెపి ప్రభుత్వం రైతులపై టియర్ గ్యాస్ ఫిరంగులతో దాడి చేయడం వలన, రబ్బర్ బుల్లెట్ తలకు తగిలి యువ రైతు శుభ కరణ్ సింగ్ మరణించారు. ఎపి రైతు సంఘము, సీఐటీయూ దీనిని తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇప్పటికైనా గుడ్డి కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరచి రైతు సమస్యలు పరిష్కారం దిశగా చర్చలు జరపాలని, ఎపి రైతు సంఘము జిల్లా ఉపాధ్యక్షులు హరి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, సీఐటీయూ మండల కార్యదర్శి బాబా వాలి, రాజు రావు పాల్గొన్నారు.

## మానవతను చాటుకున్న

# ఎమ్మెల్యే సతీమణి సుప్రియ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సతీమణి సుప్రియ మరోసారి తన మానవతను చాటుకుంది. పట్టణంలోని 27వ వార్డు వైయస్ కాలనీలో శివాలయములో 23వ తేదీన శివపార్వతుల కళ్యాణం ఆలయ కమిటీ వారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళ్యానం రోజున అన్నదాన కార్యక్రమానికి గాను తనవంతుగా 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ వారికి నగదును అందజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి అండగా ఉంటూ ఆర్థిక సహాయాన్ని అందజేయుట, పేద విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి ల్యాటాప్ ను అందించుట, ఒంటరి మహిళలకు, అనాథలకు, పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మంచి గుర్తింపును తెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు సుప్రియకు కృతజ్ఞతలను తెలియజేశారు.



## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న పల్లె

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చారుపల్లి పంచాయతీ రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరాములు నూతన గృహప్రవేశ కార్యక్రమం గురువారం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ,టీడిపి పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యా రు. పల్లె రాక సందర్భంగా శ్రీరాములు దంపతులు ఘన స్వాగతం పలికారు. నూతన గృహంలో పూజా కార్యక్రమంలో సైతం మాజీ మంత్రి పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రిని శ్రీరాములు దంపతులు సన్మానించారు. కార్య క్రమంలో మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దొన్నికోట పంచాయతీ సుబ్బరాయిని పల్లి గ్రామానికి చెందిన సచివాలయ కన్వీనర్ లక్ష్మీనారాయణ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం గురు వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణ రెడ్డి హాజరయ్యారు. నూతన గృహాన్ని ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న దాతలు

### - ఎంటిఎస్ ఉపాధ్యాయుడికి ఆర్థిక సాయం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చింతమానుపల్లి పంచాయతీ పరిధి లోని కమ్మవారిపల్లి గ్రామం లో ఎంటి ఎస్ ఉపా ధ్యాయునిగా పనిచేస్తున్న నేలకోట ప్ప తీవ్ర అనారోగ్యానికి గుర య్యారు. ప్రస్తుతం ఆయన అనంతపూర్ సవేరా హాస్పిట ల్లో వైద్యం చేయించుకుం టున్నారు. దాతలు చింతమానుపల్లి సర్పంచ్ బోయపాటి జగన్మోహన్ చౌదరి రూ.10 వేలు, సింగల్ విండో అధ్యక్షులు ఎద్దుల రామసు బ్బారెడ్డి రూ. 5000 వేలు, హెూటల్ వెంకట నారాయణ రూ. 2వేలు, అంగడి నాగ రాజు రూ.3వేలు, జైపాల్ రెడ్డి, నాగేంద్ర గుప్తా తదితరులు కలిసి 20,500 వేలు గురువారం స్థానిక ఎం ఆర్ సిలో మండ ల విద్యాశాఖ అధికారి సురేష్ బాబుకు అందజేశారు. సాటి మనిషిని ఆదుకోవడా నికి సాయ మందించి మానవత్వాన్ని చాటు కున్నారు. అనంతరం ఎంఈఓ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్ర మంలో ఉపాధ్యా యులు గణేష్, ఎం ఆర్ సి సిబ్బంది ఉన్నారు.

## వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల వ్యవసా యధికారి కార్యాల యంలో ఏవో భారతి ఆధ్వర్యంలో గురు వారం వేరు శనగ, వరి పంటల సమగ్ర సస్యరంక్షణ పై సిబ్బం దికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డి.ఏ.ఏ.బి చైర్మన్ రమణా రెడ్డి, ఏ.డి.ఏ సనావుల్లా విచ్చేశారు. వేరుశ నగ, వరి పంటలకు వచ్చే రోగాలు వాటి నివారణ చర్యలు గురించి అవగాహన కల్పిం చి, సలహాలు, సూచనలు అందించారు. ఏ.ఈ.వో కవిత, విఏఏ, విఎచ్ఏ , విఎస్ఏ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ఎవరిని ప్రకటించలేదు..

### - నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పార్థసారధి రెడ్డి

మడకశిర మేజర్ న్యూస్ : టిడిపి అధిష్టాన అధినేత నారా చంద్రబాబు మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా అధికార పూర్వకంగా ఎవరి పేరును ప్రకటించలేదని నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పార్థసారథి రెడ్డి పేర్కొన్నారు.గడిచిన కొద్ది రోజులుగా నియోజకవర్గంలో ఇతనే , కాదు ఇతను అంటు పత్రికల్లో, ప్రచార మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను పార్టీ కుటుంబ సభ్యులు ఎవ్వరు నమ్మరాదంటు స్వయంగా ఆయనే గురువారం పత్రికా గోష్టిలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నియోజక వర్గంలో పార్టీకి వస్తున్న ప్రజాదరణతో జీర్ణించు కోలేక తెలుగుదేశం పార్టీని కొందరు అదేపనిగా దురుద్దేశంతో భ్రష్టు పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. కావున ఎటువంటి పరిస్థితుల్లోను పార్టీ నాయకులు,కార్యకర్తలు ఈ పుకార్లను ఏ ఒక్కరు నమ్మవద్దండనిహితవుకోరారు. నియోజక వర్గంలో పాలక వైకాపా పార్టీ, నియోజక వర్గ నేతలు చేపడుతు వచ్చిన ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతు, పార్టీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా నిలిచి పార్టీ పిలుపిచ్చిన కార్యక్రమాలను విజయ వంతం చేసుకుంటూ అందర్నీ కలగలుపుకొని ముందుకు సాగుతూ పార్టీని బలోపేతం చేస్తూ వస్తున్న నేతను అధినేత



చంద్రబాబు తన వ్యక్తిగత సర్వేల ద్వారా నిఘాడంగా సమాచారాన్ని సేకరించడంతో పాటు, ప్రజల అభిప్రాయాన్ని, నాయకుల, కార్యకర్తలు, అభిప్రాయాలను తెలుసుకొని ఒకటికి పది సార్లు ఆలోచన చేసి అంతిమంగా అభ్యర్థి పేరు ప్రకటిస్తుందన్నారు. అదేవిధంగ గత నాలుగున్నర సంవత్సరాలుగా పార్టీకి ఎవరు పనిచేశారు, వైసిపి పార్టీ చేసిన అవినీతి, అరాచకాలను, అక్రమాలను, దుర్మార్గాలను, ఎవరు నిలదీ శారు తదితర అంశాలను అధిష్టానం ఇప్పటికే గుర్తించిం దని చెప్పారు. పార్టీ కార్యక్రమాలలో త్రికరణ శుద్ధిగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్న వారు ఎవరు ,అలాంటి వారిని తెలుగుదేశం పార్టీ అందరి సమక్షంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నిర్ణయం తీసుకొని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని నిర్ణయిస్తారని తెలిపారు . అంతవరకు నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలు ఈ పుకార్లను ఎటువంటి పరిస్థితుల్లో నమ్మవద్దండిని దీనికి తోడు ఓ దినపత్రిక వచ్చిన ఉహాగానవార్తా కథనానికి పార్టికి ఏటువంటి సంబధం లేదన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్ విడుదలలోపు ఉద్యోగాలు భర్తీ చేయండి

### - సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరా రెడ్డి

మడకశిర మేజర్ న్యూస్ : నిరుద్యోగుల కు ఉద్యోగాలు కల్పించాలనే నిజాయితీ ఉంటే అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ వెనువెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు భర్తీ చేసి ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి సవాల్ విసారారు. గురువారం పట్టణంలోని శ్రీ నీలకంఠా శీతల గిడ్డంగి ఆవరణంలో విలేకరులతో రఘువీరా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగాల భర్తీ చేస్తామని మాట చెప్పి మోసం చేశారని ఈనేపథ్యం లో నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు నిరుద్యోగులు కలసి శాంతియుతంగా సెక్రటరియట్ ముట్టడించి వినతి పత్రం అందజేయ డానికి సిద్ధం అవుతుండగా ప్రభుత్వం ఆఘు మేఘాలపై ఎక్కడికక్కడ అరెస్టు చేసి అడ్డుకోవడం ప్రభుత్వానికి తగదని హితవు పలికారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఉడతా భక్తిగా మోసపూరిత నోటిఫికేషన్లు విడుదల చేసి మోగ డిఎస్సి అంటూ నిరుద్యోగులను ముఖ్యమంత్రి కుచ్చుటోపి పెట్టారని పేర్కొన్నారు. అలనాడు ప్రతిపక్ష హెూదాలో వుండగా అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ క్రమబద్ధీ కరిస్తామని, ప్రతి జనవరి 1



జ్యాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీ ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి కనీసం ఒక శాఖలో కూడా ఉద్యోగాలను పూర్తిగా క్రమబద్ధీకరించ కుండా పాక్షికంగా 10,000 మందిని క్రమబద్ధీకరిస్తామని నమ్మబలికి నేటికీ పూర్తిగా క్రమబద్ధీకరించక పోవడం జ్యాబ్ క్యాలెండర్ ఉసే లేకుండా పోయిందని పెదవి విరిచారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టి నప్పటి నుండి ప్రభుత్వ శాఖలో పని చేసే ఉద్యోగులకు జీతాలు కూడా ఒకటవ తేదీన చెల్లించలేని దౌర్భాగ్య స్థితిలో ,అసమర్థ పరిపాలన సాగిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, ప్రభాకర్ రెడ్డి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలపై రైతులు నిరసన

అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొట్టువారిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని రైతు లు గురువారం ఎడా పెడా విద్యుత్ కోతులపై స్థానిక సబ్ స్టేషన్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ట్రాన్స్ కో అధికారులు తమ ఇష్టారాజ్యంగా విద్యుత్ కోతల విధిస్తు న్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయా నికి విద్యుత్ వేళలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతు లను తీవ్ర ఇబ్బందు లకు గురిచేస్తున్నారని రైతులు విద్యుత్ అధికారులపై మండి పడ్డారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి రైతులకు నాణ్యమైన కరెంటు సౌకర్యం కల్పించి విద్యుత్ వేళలు రైతులకు అనుకూలంగా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరా లో అర్ధరాత్రి పూట వ్యవ సాయ మోటార్లకు సరఫరా చేయడంతో రైతులు విష సర్పాలకు బలైపోతున్నారని రైతులు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల సంక్షేమం కోసం విద్యుత్ వేళలు మార్చి రైతులను ఆదుకోవాలని వారు సూచించారు.

## నేడు ఆరోగ్యసురక్ష కార్యక్రమం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పి.కొత్తపల్లి గ్రామ సచి వాయలం యందు శుక్రవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారిణి కల్పనారెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠత్మకం గా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల పాలిట వరమని. ఎటువంటి ఖర్చులే కుండా పూర్తి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందించడం జరుగుతుందన్నారు.అవసరమైన వారికి పై వైద్యశా లలుకు పంపండం జరుగుతున్నదని.ఉదయం 10 నుండి 5 వరకు వైద్య సిబ్బంది గ్రామ సచివాలయం దగ్గర అందుబాటులో ఉంటారని ఈ అవ కాశం ను సద్వినియో గం చేసుకోవాలన్నారు.

## క్విజ్ పోటీల్లో హులికుంట విద్యార్థి

**రొళ్ల, మేజర్, న్యూస్ :** ఆర్డీటి సంస్థ నిర్వహించిన క్విజ్ పోటీల్లో హులికుంట విద్యార్థి ద్వితీయ స్థానంలో నిలిచారు. పిల్లలలో పోటీతత్వం పెంచి, ప్రోత్స హించి, వారిని ఉన్నత స్థాయికి తీసుకురావడమే ఆర్డీటి సంస్థ ముఖ్య ఉద్దేశం అని మడకశిర రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం మడకశిర ఆఫీస్ లో జరిగిన క్విజ్ పోటీలలో గెలుపొందిన పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీల వలన విద్యార్థుల్లో పోటీ పరీక్షలు బాగా వ్రాసి జీవితం లో మంచి స్థాయి లో నిలుస్తారని అయన పేర్కొన్నారు. ఈ పోటీలో ప్రతమా స్థానం పెనుకొండ మండలం గుత్తూరు, ద్వితీయ స్థానం హులీకుంఠ రొళ్ల ఏరియా పిల్లలూ సాధించి, మర్చి 7 న, అనంతపురం జిల్లాల లో జరిగే పోటీలకు అర్హత సాధించారురు. ఈ కార్యక్రమం లో ఏటీఎల్ ఓబులేసు, జయ చంద్ర, లలిత, సుదర్శన రెడ్డి సిబ్బంది రవికుమార్, వెంకటేష్, రామాంజి, జయరామప్ప తదితరులు పాల్గొన్నారు.



# మీ కుటుంబానికి మంచి జరిగింటేనే ఓటు వేయండి : ఆలూరు

**– అభివృద్ధి, సంక్షేమం మాకు రెండు కళ్ళు**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మీ కుటుంబానికి మంచి జరిగింటేనే ఓటేయండి అన్న దమ్మున్న నాయకుడు మా జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర విద్యా సలహాదారు ఆలూరి సాంబశివారెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి దగ్గర ఏర్పాటు చేసిన వై.యస్.ఆర్. ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండలంలో ఆసరా ద్వారా 9.42కోట్ల రూపాయలు నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశారు. ఇప్పటి వరకు నాలుగు విడతల్లో 1,044 సంఘాలకు దాదాపు రూ. 37.67 కోట్ల రూపాయలు వైయస్సార్ ఆసరా క్రింద లబ్దిని చేకూర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమ పాలన జరుగుతూ ఉంటే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఆరోపణలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో, ప్రతిపక్షాలు గెలవడానికి సాధ్యం కాని హామీలు ఇస్తూ మోసం చేయటానికి వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోకండి అన్నారు. ఇంటి దగ్గరికి అందిస్తున్న సంక్షేమ పాలన మళ్లీ కావాలి అంటే జగనన్నకు ఓటు వేయాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అమలు పరిచిన సంక్షేమ పథకాల కంటే ఎక్కువ అందిస్తున్న జగనన్నని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుంటే మరింత మేలు జరుగుతుందన్నారు.

**వలంటీర్లు.. భవిష్యత్తు సారథులు**

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరువచేస్తున్న వలంటీర్లు సంక్షేమ సారథులే కాదని భవిష్యత్తు సారథులని , వారి సేవలు అమూల్యమైనవని ప్రభుత్వ సాంబశివారెడ్డి, వీరాంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి దగ్గర వలంటీర్ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాలంటీర్ ఎం.అనిక్ కుమార్ సేవా వజ్ర, ఐదు మంది వాలంటీర్లకు సేవారత్న, 292 మంది వాలంటీర్లకు సేవా మిత్రా పురస్కారాలను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరుసగా నాలుగవ ఏడాది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్సిఊపి ప్రభుత్వం అందిస్తున్న సేవ పురస్కారాలు వాలంటీర్ల అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు. పురస్కారాల ప్రధాన కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత చక్కగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నీలం భాస్కర్, వైఎస్సార్సీపీ మండల ఇన్చార్జ్ ఆలూరు రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ పార్వతి, తాసిల్దార్ హనుమాన్ నాయక్, ఎంపీడీవో శోభారాణి, వైస్ ఎంపీపీ రాంగోపాల్, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, పూల నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, బైపు రెడ్డి బుల్లె రాజా,పురుషోత్తం, ఏపీఎం మద్దిలేటి, ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాలు, వలంటీర్లు, పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నాం..

**– తలుపుల మండలం సంగటివారి పల్లిలో ఇంటింటా ప్రచారం**

**– ప్రచార కార్యక్ర మంలో టిడిపి ఎమ్మె ల్యే అభ్యర్థి కందికుంట**

కదిరి, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల సందర్భంగా కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ తన ఎన్నికల ప్రచారాన్ని బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభిం చారు. ఆనవాయితీ నియోజకవర్గానికి ఈశాన్య ప్రాంతమైన తలుపుల మండలం లోని సంఘటవారిపల్లె నుండి ప్రచార కార్యక్ర మాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రచార కార్యక్రమం, బాబు షూరిటీ.. భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింద న్నారు. ప్రజలు కూడా తెలుగుదేశం పార్టీకి పెద్ద ఎత్తున ఆదరణ ఉందని తెలిపారు. ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తోందని మొదటి రోజు తన ప్రచార కార్యక్రమమే నిదర్శ నమని పేర్కొన్నారు. పది రోజుల్లో పూర్తిస్థాయిలో మరింత ఉధృతంగా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. 2024 ఎన్నికలు రాష్ట్రానికి ప్రజలకు టిడిపికి, నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేకమైన ఎన్నికల గానే తాము చూస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ఓడిపోలేదని, రెండుసార్లు మాత్రమే ఓడిందని ఈసారి తెలుగుదేశం పార్టీకి గెలుపని తెలిపారు. ఎన్నికలలో టిడిపి పోతోందని , ప్రజలు కూడా గెలిపించడానికి సిద్ధమయ్యారన్నారు. అనంతరం సంఘటవారి పల్లి గ్రామంలో కందికుంట



వెంకటప్రసాద్ ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలపై ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గుర్తు సైకిల్ పై ఓటు వేసి గెలిపించా లని గ్రామస్తులను అభ్యర్థించారు. ప్రచార పర్వం కార్యక్రమంలోని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు బ్రిడ్జి నిర్మాణాలు వద్ద కందికుంట వెంకట ప్రసాద్ సెల్ఫీతో ప్రజలకు వివరించారు. కందికుంట ప్రచార పర్వంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, పర్వీన్ భాను, కదిరి పట్టణ తలుపుల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# 26న అనంతపురంలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ

**– మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజనాథ్**

కదిరి, మేజర్ న్యూస్ : 26న అనంతపురంలోని జూనియర్ కళాశాల నందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బహిరంగ సభను నిర్వహి స్తు న్నట్లు మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి సాకే శైలజనాథ్ పేర్కొన్నారు. వారం కదిరి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాకె శైలజనాథ్ మాట్లాడుతూ 26 న అనంతపురంలో బహిరంగ సభకు ఏఐసిసి మల్లికార్జున ఖర్గే, ఏపీసిసి అధ్య క్షులు వైఎస్ షర్మిల రెడ్డి, సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి, పల్లంరాజు ఇతర సీనియర్ నాయ కులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు కదిరి నియోజక వర్గం నుండి ప్రజలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. పదేళ్ల క్రితం సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అప్పుడు లక్ష కోట్ల లోపల ఉండేదని ప్రస్తు తం అప్పు 11 లక్షల కోట్లకు చేరిందన్నారు. ప్రతి ఒక్కరిపై ఈ భారం మోపబడిందని పేర్కొన్నారు. ఏసీబీ ప్రభుత్వంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వైఎస్ షర్మిలా రెడ్డి నాయ కత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే రాష్ట్రం లోని ప్రజలకు మంచి జరుగుతుందని తెలి యజేశారు. సమావేశంలో ఏపీసిసి ఉపాధ్యక్షులు కేటి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కె ఎస్ షానవాజ్, నాగభూషణం, అష్రాఫ్, పారేసు, అక్రమ్, నాగేంద్ర యాదవ్, బాబా, ఖాదర్బాషా, కదిరప్ప, షౌకత్, ఇర్ఫాన్, షబ్బీర్ పాల్గొన్నారు.

# పరీక్షల కోసం పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి : కలెక్టర్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** తాడేపల్లిలోని విద్యా శాఖ కార్యాలయం నుంచి గురువారం ఇంటర్మీడియట్, 10వ తరగతి, డీఎస్సి, టెట్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ లతో స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ సౌరబ్ గౌర్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తో కలిసి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డివిఈఓ వెంకటరమణ నాయక్, డిఈఓ వరలక్ష్మి, ఇన్స్పెక్టర్ రాముడు, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. జిల్లాలో ఇంటర్మీడియట్, 10వ తరగతి, డీఎస్సి, టెట్ పరీక్షల నిర్వహణ కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్ పరీక్షలకు, మార్చి 18వ తేదీ నుంచి నిర్వహించే పదవ తరగతి పరీక్షల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసి పరీక్షలను తనిఖీ చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలని, ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు ఆర్టీసీ బస్సులతో రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షలు జరిగే రోజు 100 మీటర్లలోపు ఉండే జిరాక్స్ సెంటర్లను బంద్ చేయించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఒక నర్సును ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాలను సెల్ ఫోన్ ఫ్రీ జోన్ గా ప్రకటించడం జరిగిందని, కావున ఏ సిబ్బంది కూడా సెల్ ఫోన్ లను ఉపయోగించరాదన్నారు. పరీక్ష కేంద్రానికి వెళ్లే ముందు అమ్మాయిలను మహిళా పోలీసులు తనిఖీ చేయాలన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



# ఉరేసుకొని వృద్ధురాలు ఆత్మహత్య

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: నగర శివారులోని ఎస్బిఐ కాలనీకి చెందిన తులసమ్మ (60) వృద్ధురాలు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించక అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రుద్రంపేట పంచాయతీని ఆదర్శ పంచాయతీగా అభివృద్ధి చేస్తాం

**– జనసేన జయభేరిలో టీసీ వరుణ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలోని రుద్రంపేట పంచాయతీని ఆదర్శ పంచాయతీగా అభివృద్ధి చేస్తామని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి సి వరుణ్ అన్నారు. జనసేన జయభేరి కార్యక్రమంలో భాగంగా రుద్రంపేట కు చెందిన జనసేన నాయకులు ఆకుల అశోక్, హరి సారధ్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ టిసి వరుణ్ గురువారం అజయ్ జోష్ కాలనీ, మదర్ తెరిసా కాలనీలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల్ని ఆప్యాయంగా పలకరించారు. స్థానికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. జనసేన టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యల్ని పరిష్కరించడంతో పాటు కాలనీలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అర్బన్ నియోజకవర్గంలో రుద్రంపేట పంచాయతీని మోడల్ పంచాయతీగా అభివృద్ధి చేస్తామన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను ఆదరించి, జనసేన టిడిపి పార్టీలను ఆశీర్వదించాలని వరుణ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రుద్రంపేట పంచాయతీ తెలుగుదేశం నాయకులు వైస్ ప్రెసిడెంట్ వరుణ్ చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు కిరణ్ కుమార్, సిద్దు, జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శిలు కుమ్మర మురళి, అంజి, సంపత్, వీరమహిళలు దాసరి సరిత, సరిత, అంజలి, వర్షిత, అరుణ, రమాదేవి, వరలక్ష్మి, మరియు నాయకులు మధుసూదన్, చిరు, చందు, విజయ్ భాస్కర్, రహీం భాష, బళ్లారి అనిల్, నజీమ్, హిద్దు, పెండ్లిమర్రి శీన, శివ, షేక్షావలి, సాదిక్, వంశీ, నౌషాద్, సాదిక్, శివ, తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ కన్వీనర్ గవ్వల శ్రీనివాసులు, వడ్డే గజేంద్ర, టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాలు, సుధాకర్, చిత్త రాజశేఖర్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు శుభకరన్ సింగ్ హత్య కేంద్ర ప్రభుత్వ హత్యే




**అంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఢిల్లీ రైతు ఉద్యమంపై బిజెపి ప్రభుత్వ ధమన కాండ నశించాలని అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వన్నారెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, వెంకటనారాయణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి బండి రామకృష్ణ, పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరై ప్రసంగించారు. రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ముఖ్యంగా రైతులు పండించే అన్ని పంటలకు డాక్టర్.ఎం .ఎస్ . స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని,ఒక పర్యాయం పంటరుణాలను మాఫీ చేసి ఆత్మహత్యల నుంచి రైతాంగాన్ని కాపాడాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీ లో ఉద్యమం చేస్తున్న రైతు నేతలతో సఫలమయ్యేటట్లు చర్చలు జరిపి రైతాంగం జరుగుతున్న ఆందోళనను విరమించే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట రాముడు,రామకృష్ణ, మన్నీల వెంకట రాముడు, బుల్లె నగేష్, నరేంద్ర, జి.దుర్గాప్రసాద్, ఎర్ర పోతన్న , నారప్ప, ధనుంజయ, శంకర , రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# చంద్రన్న రాజ్యం రాబోతోంది : మాజీ ఎమ్మెల్యే



మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో మరికొన్ని రోజుల్లో జరగబోవు ఎన్నికల్లో నారా చంద్రబాబు సారథ్యంలో అత్యధిక స్థానాల్లో టిడిపి కైవసం చేసుకొని రాజ్యాధికారం చేపట్టిన మరుక్షణం లోనే చంద్రన్న రాజ్యంలో రాష్ట్రం శుభక్షంగా ఉండబోతుం దని మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ప్రజా ఆశీర్వాదం లో భాగంగా చందకచర్ల గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చందకచర్ల పంచాయతీ పరిధి గ్రామాలలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తు ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా ఇంటి ఇంటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు, మహిళలకు, యువకులకు తెలియజేస్తు మాజీ శాసన సభ్యులు కె. ఈరన్న , తనయుడు డా"సునీల్ కుమార్ ముందుకు సాగుతూ వెళ్ళారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు, జనసేన నాయకులు, మాజీ ఎంపీపీ లు, మాజీ జడ్పీటీసీ లు, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు, మాజీ సర్పచులు, మాజీ ఎంపీటీసీ లు, వార్డ్ మెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు స్థానిక చందకచర్ల పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపాను గద్దె దింపుదాం.. అనంత నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం

**– జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపి అనంత నగరాన్ని అభివృద్ధి చేసుకుంటామని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పేర్కొన్నారు. గురువారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమం లో భాగంగా 34వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 21వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమయ్యి పలు సమస్యలు గుర్తించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఈ డివిజన్ లో పర్యటించి అరకొర రహదారులు మాత్రమే వేసి డివిజన్ మొత్తం అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నాడని కానీ ఇక్కడ వాస్తవ పరిస్థితులను చూసినట్లయితే అందుకు పూర్తి భిన్నంగా ఉందని సందులలో రోడ్లు సరిగాలేక మురుగు కాలువలు పూడిక తీయక మంచి నీరు సకాలంలో రాక స్థానిక ప్రజలు అష్టకష్టాలు పడుతు న్నారని జనసేన టీడీపీలకు ఓటు వేసి వైకాపాను గద్దె దించుదాం అనంత నగరాన్ని సుందర అనంతగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని అశోక్ నగర్ లో ఉరేసుకుని రూరల్ మండల పరిధిలోని ఇచ్చి ఏడు గ్రామానికి చెందిన పూజారి పెద్దన్న (36) గురువారం ఉదయం మృతి చెందాడు. కంకర మిషన్ కార్మికుడగా పని చేస్తున్న అతను గత కొన్నేళ్లుగా నగరంలోని అశోక్ నగర్ లో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపం చెందిన అతను ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి వన్టౌన్ సిఐ రెడ్డప్ప సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొన్న ద్విచక్ర వాహనదారుడు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఖజానా జ్యువెలర్స్ వద్ద రోడ్డు దాటుతున్న నబీ రసూల్‌ని ద్విచక్ర వాహనదారుడు గురువారం మధ్యాహ్నం వేగంగా వచ్చి ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వ్యక్తి కాలు పూర్తిగా నుజ్జు నుజ్జుగా మారడంతో గమనించిన స్థానికులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం 108 ద్వారా తరలించారు. పరిశీలించిన వైద్యులు అతనికి తీవ్ర ప్రమాదం సంభవించిందని వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని నాయన కోట తండాకు చెందిన మంగమ్మ బాయి అనారోగ్యంతో మృతి చెందారు. మంగమ్మ బాయి మృతదేహానికి దుర్గా ప్రసాద్ నాయక్ నివాళులర్పించి అంత్యక్రియల నిమిత్తం మృతురాలి కుమారుడు భాస్కర్ నాయక్ రూ. 4000 ఆర్థిక సాయం అంద జేశారు.

# ఛలో అమరావతికి తరలిరండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వికలాంగుల హక్కుల సాధన కోసం మార్చి 9న తలపెట్టిన ఛలో అమరావతి కార్యక్రమానికి వికలాంగులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో విహెచ్పిఎస్ ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశం నిర్వహించా రు. వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు సక్రమంగా వికలాంగుల హక్కుల చట్టాన్ని పకడ్బందీగ అమలు చేయాలని, వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఇల్లు స్థలమిచ్చి, ఇల్లు నిర్మించాలని తదితర డిమాండ్లతో చలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్ర మంలో విహెచ్పిఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, ఉపాధ్యక్షురాలు హుస్సేన్బి, వరాలమ్మ ,ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి ,పద్మావతి, నాగమ్మ ,విహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరామయ్య, స్వరప ,కళామండలి అధ్యక్షులు పుల్లన్న , ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపులకుంట రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలవలేమనే దాడులకు

# ఉసిగొలుపుతున్న సీఎం జగన్..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో గెలవలేమనే భయంతోనే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాత్రికేయులు, పత్రిక కార్యాలయాలపై వైసిపి గుండాల ద్వారా దాడులకు ఉసిగొలుపుతున్నాడని ఆత్మకూరు మండల టిడిపి నాయకులు ధ్వజమెత్తారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ కర్నూలు ఈనాడు కార్యాలయంపై జరిగిన దాడి, సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై వైసీపీ గుండాల దాడి అప్రజాసామికమని తెలిపారు. వైకాపా ప్రభుత్వం తీరును మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని మండిపడ్డారు దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పురవీధుల్లో ఊరేగిన శ్రీ లక్ష్మి వేంకటేశ్వరుడు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు సప్త దశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ అభివృద్ధి కమిటీ, శ్రీ గణపతి సచ్చిదానంద దత్తత జ్ఞానబోధ సభా ట్రస్ట్, అర్చకుల, భక్తాదులు, దాతలు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాల్గవ రోజు ధ్వజ కుంభ పూజ, చతుష్టాన అర్చన, నిత్య, శాంతి హెూమాలు, మూలమూర్తి గాయత్రి మూల ధ్యానహ వనము, పరివార హవనము, విశ్వకేశన ఆరాధన, తదితర కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు అర్చకులు సుదర్శన ఆచార్యులు, అనిల్ కుమార్ ఆచార్యులు, వారి శిష్య బృందం వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ నిర్వహించారు. ఉదయం గజ వాహనం, రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని పట్టణ పురవీధులలో ఊరేగించారు. వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ తిరుమల తిరుపతిలో నిర్వహించే పద్ధతిలో అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తాదులందరికి వేడుకలు కన్నుల పండుగగా భక్తాదులు, దాతలు, కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడంలో అందరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాహన దాతలు గాజుల విజయలక్ష్మి, గాజుల నాగేంద్ర ల పేరిటన ప్రత్యేక పూజలు వనర్చి వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అర్చకులు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి పాంచ రాత్ర ఆగమ శాస్త్ర ప్రకారంగా అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కమిటీ సభ్యులు మెటికల కుల్లాయప్ప, దత్త శివ, బిల్లే నాగప్ప, సాగా సురేష్, శంకర సంజీవులు, రంగా శీనా, గుద్దిటి రామాంజనేయులు, బాల, నాగేంద్ర, స్వామివారి వాలంటీర్స్, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో నిధుల దుర్వినియోగంపై విచారణ

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర మండలం గుండుమల కేజీబీవీ బాలికోన్నత పాఠశాలలో నిధుల దుర్వినియోగంపై సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి విచారణ చేయడం జరిగింది. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ రాలు 2.50 లక్షలు పాఠశాల నిర్వహణ నిధులు మంజూరు కాగా అందులో సగం నిధులను స్థానిక ప్రభుత్వ పాఠశాలకు కేటాయించి మిగిలిన నిధులను కేజీబీవీ పాఠశాలకు వెచ్చించవలసి ఉంది. అయితే ఈ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సర్వ శిక్ష అభియాన్ కు చెందిన జిసిడిఓ అధికారికి మామూలు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు కేజీబీవీ పాఠశాల నుండి సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు ఫిర్యాదు వెళ్లడంతో దానిపై విచారణ చేయడానికి జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి ఆ పాఠశాలను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులం దరిని జిసిడిఓ మామూలు ఇవ్వాలని ఎవరిని అడిగారు అది తెలపాలని ప్రశ్నించగా అక్కడ పనిచేసే వారు తమకు తెలియదని తాను ఫిర్యాదు చేయలేదని ఎస్ ఓ చెప్పడం పట్ల మరి ఈ పాఠశాలలో పనిచేయువారు ఫిర్యాదు చేయకపోతే బయటివారు ఫిర్యాదు చేశారా అంటూ ఆమెపై మండిపడ్డారు. అంతేకాక పాఠశాల నిర్వహణకు మంజూరైన నిధుల ను సైతం పనులు చేయకుండానే ఖాతా నుండి నిధులు డ్రా చేయడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఆమె తీరు పట్ల మండిపడుతూ ఈ విషయంపై ఉన్నత అధికారులకు విచారణ నివేదికను అందజేసి సంబంధిత కేజీబీవీ ఎస్ఎఫ్ఐ శాఖా పరమైన చర్యలకు సిద్ధం చేసినట్లు తెలిసింది. ఏది ఏమైనా మడకశిర నియోజకవర్గంలో కేజీబీవీ బాలికల పాఠశాలలు, కళాశాలలు, మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో కళాశాలలో రోజురోజుకు అక్కడ విధులు నిర్వహించే పర్యవేక్షణ అధికారుల తీరు పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల సైతం మండిపడుతున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పలుసార్లు విద్యార్థుల తల్లిదండ్రులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని వీరి మూలంగా పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయంలో జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని సంబంధిత పర్యవేక్షణ అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నూతన వధూవరులను దీవించిన బండిక్రిష్టప్ప



రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మీ పవిత్ర బంధం సుఖ సంతోషాల తో హాయిగా సాగిపోవాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతన దంపతులను దీవించారు. గురువారం ఆయన ఆ సేవా సమితి పై తోట ముత్తయ్య, మిత్రులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి జయరాముడు, మురడి ఆనంద్ రెడ్డి తదితరులతో కలిసి ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. బళ్లారి నగరంలోని గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రాయదుర్గం పట్టణం కె కె టి సత్యనారాయణ, సుజాత దంపతుల ఆహ్వానం మేరకు పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు రాఘవేంద్ర ప్రసాద్, వాసంతి వర్మ లను ఆశీర్వదించారు.

# నేడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు పర్యావరణ పరీక్ష

## – విద్యార్థులు తప్పనిసరిగా రాయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: 2024 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు చెల్లించిన జనరల్, ఒకేషనల్ గ్రూపులకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు, ఇంటర్ చదివి పర్యావరణ విద్య పరీక్ష ఫెలైన విద్యార్థులు, పరీక్షకు హాజరుకాని విద్యార్థులు నేడు జరిగే పరీక్షకు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్, జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి వెంకటరమణ నాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో గురువారం పర్యావరణ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు హాజరుకాని విద్యార్థులకు ఇంటర్మీడియట్ బోర్డు పాస్ సర్టిఫికెట్ మంజూరు చేయదు అన్నారు. ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్స్ అందరూ ప్రశ్నాపత్రాలను వెబ్సైట్లో డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.

## మౌలానా అబుల్ కలాం

# ఆజాద్ అడుగుజాడల్లో నడవాలి



**– హెడ్మాస్టర్ సివి శేషు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మౌలానా అబుల్ కలాం ఆజాద్ అడుగుజాడల్లో అందరూ నడవా లని హెడ్మాస్టర్ సివి. శేషు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా పట్ట ణంలోని శివానగర్లో గల బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థుల నడుమ నిర్వహించారు. అనంతరం సివి శేషు మాట్లాడుతూ భారత దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ అని, అదేవిధంగా ఉర్దూలో ఆల్ హిలాల్ వారపత్రిక, ముస్లింల మధ్య విప్లవాత్మకమైన భావాలను పెంచడానికి ప్రారంభించి, అల్ హిలాల్ మోర్లో వింటూ సంస్కరణల ఫలితంగా రెండు వర్గాల మధ్య జలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతం, ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదరచ్చడంలో కీలకమైన పాత్ర పోషించడం జరిగిందని తెలిపారు. 1916 లో ప్రభుత్వం పత్రికను నిషేధించి, రాంచీలో ఆజాద్ను నిర్బంధించారు అని తెలిపారు. ఆ తర్వాత మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత విడుదల చేశారని తెలిపారు. ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటీష్ వ్యతిరేక భావాలను పెంచడం జరిగిందని తెలిపారు. భారత స్వాతంత్ర ఉద్యమానికి కూడా అబుల్ కలాం మంచి పాత్ర వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోండి

**– ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శివ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రాక్టికల్స్ ఫీజులు పేరుతో వేలాది రూపాయల డబ్బును విద్యార్థులతో వసూలు చేస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలపై చర్యలు గైకొనాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శివ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న వాసవి మహిళ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం వారు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా రెండవ శనివారం, ఆదివారం అనేది కూడా లేకుండా అదనపు తరగతులు నిర్వహించడం దారుణమని తెలిపారు. అలాగే ర్యాంకుల కోసం విద్యార్థులను వేధిస్తున్నారని, అధిక ఫీజులు కూడా వసూలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఇష్టానుసారంగా విద్యార్థుల నుండి ప్రాక్టికల్స్ ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, కనీసం ఫీజు విద్యార్థులతో 300 రూపాయల నుంచి 500 రూపాయలకు ఉంటే వాటిని పక్కనపెట్టి ప్రతి విద్యార్థితోను 200500 నుంచి 3 వేల రూపాయల వరకు వసూలు చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఇందులో భాగంగా వాసవి మహిళా ప్రైవేట్ జూనియర్ కళాశాలపై చర్యలు గైకొనాలని కోరుతూ ఇంచార్జ్ ఆర్ ఐ ఓ కు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రదీప్, రాజా, పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు పొందిన

# 278 మంది దళితులకు న్యాయం చేయాలి

**– జిల్లా కలెక్టర్ కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మం డలం కురుకుంట పంచా యతీ పరిధిలోని సర్వే నెంబర్ 41-1,41-3,41-బీ లో ఎమ్మార్పీఎస్ కార్య కర్తలకు కేటాయించిన ఇళ్లస్థలాలను కొందరు అధికార పార్టీ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి కబ్జా చేయడానికి చూస్తున్నారని, ఈ విషయంపై ఇప్పటికే రెండు నెలలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తున్నామని, అధికారుల దృష్టి కూడా అనేకమార్లు విన్నవించామని, తమరు దళిత ఇళ్లస్థలాలపై పూర్తి విచారణ జరిపి, 278 పటాలు పొందిన లబ్ధిదారులకు అ స్థలంలో సర్వే నిర్వహించి ఎవరి స్థలం వారికే అప్పగించేలా చూడాలని జిల్లా కలెక్టర్ గౌతమిని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బి సి అర్ దాస్ గురువారం వినతిపత్రం అందజేశారు.